ప్రజా సమస్యలు పరిష్కరిస్తా :మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి నియోజక వర్గంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం సుడిగాలి పర్యటన చేస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామాలలో ఆయా కార్యక్రమాలకు వెళ్లినప్పుడు ఆయా గ్రామాల సమస్యలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని ప్రజల హామీ ఇచ్చారు. వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామానికి చెందిన ధర్మారెడ్డి మంత్రి దృష్టికి

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 23, ఆగస్టు 2024 — 8 పేజీలు

గ్రామాల అభివృద్ధికే ..

గ్రామసభలు

నేటి నుంచే సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభల నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటి : పల్లెలే ప్రగతికి పట్టు గొమ్మలు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. గ్రామసభల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించింది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను గుర్తించనుంది. ఇందులో భాగంగా నేటి నుంచి గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇప్పటికే గ్రామసభల నిర్వహణ ఏర్పాట్లలో డ్వామా తలమునకులైంది గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వాటి పురోగతికి అవసరమైన చర్యలు ఈ గ్రామ సభల ద్వారా సమిష్టి నిర్ణయం తీసుకోనున్నారు. అన్నమయ్య జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో మెటీరియల్ కాంపోనెంట్ సిసి రహదారులు సీసీ డ్రైన్లతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించారు. ఆయా గ్రామసభలకు సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి నేతృత్వం వహించాల్సి ఉంటుంది. ఈ సభలకు ఉపాదామే వేతనదారులు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు ద్వారా సభ్యులు హాజరై ఆయా గ్రామాల్లో కావలసిన అవసరాలను గుర్తించాల్సి ఉంది. బీటీ రహదారులు

-2లో

ఉచిత ఇసుకను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

బోడిగుంటపల్లి గ్రామంలో త్వరలో ఇసుక లభ్యత: కలెక్టర్

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజలకు ఉచి త ఇసుకను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలియజేశారు. గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట మండలం బోడిగుంటపల్లి గ్రామంలో త్వరలో ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసు కొస్తామని, ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్టుగా పేర్కొన్నారు. ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేస్తోందని ప్రజలందరికీ ఉచిత ఇసుకను అందుబాటులోకి

-4లో

ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు

ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పెన్నా పరిసర ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జరక్కుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అర్బన్ సీఐ లింగప్పను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు నిర్దేశించిన వంద రోజులు కార్యక్రమం కార్యాచరణ ప్రణాళికను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో గంజాయిపై నిఘా ఉంచి విక్రయాలను అరికట్టాలన్నారు. మట్కా క్రికెట్ బెట్టింగ్ గ్యాంగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచి అరికట్టాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. బహిరంగ మద్యపానం జరక్కుండా మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను

-4లో

చాలీచాలని వానలు...

చేరువలో కరువు ఛాయలు

పదునునెక్కని పంటపొలాలు

శ్రావణంపై సన్నగిల్లుతున్న ఆశలు

ఆందోళనతో అన్నదాతలు

విశాలాంధ్ర -పులివెందుల: ఒకవైపు పదునెక్కని పంటపొలాలు మరోవైపు శ్రావణంపై సన్నగిల్లుతున్న ఆశలు.. కళ్లెదుటే దుర్భిక్ష పరిస్థిలులు.. చాలీచాలను వానలతో కరువు ఛాయలు అలముకునే పరిస్థితి కనిపిస్తుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వానలు వస్తున్నా వాగులు ప్రవహిస్తున్నా అవి రైతులకు సంతృప్తిని వ్వలేదు. ఒకరోజు వర్షం వస్తే వారం రోజు ఎండలు కాస్తున్నా యి. వేసవిని తలపిస్తున్న ఎండలు సగటు రైతును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కడప జిల్లాలో అక్కడక్కక అడపదడపా వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో చినుకుజాడలేదు. దీంతో కడప జిల్లాను కరువు మండలంగా ప్రకటించాలన్న డిమాండ్ విపక్షపార్టీల నుంచి వెలువడే అవకాశం ఉన్నట్లు

-5లో

నేడు రాజంపేటకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక

అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ- భారీగా బ్యానర్లు ఏర్పాటు చేసిన జనసేన నేతలు

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో పర్య టించనున్నారు. ముందుగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో మైసూర్ వారి పల్లెలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో పాల్గొని జిల్లా అధికారుల యంత్రాంగం సమక్షంలోనే ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యలను పరిష్కరించ దిశగా అడుగులు వెయ్యనున్నారు. అనంతరం రాజంపేట మండల కేంద్రంలో 2021 సంవత్సరం డిసెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన ముప్పు గ్రామమైన పూల పుత్తూరు గ్రామపంచాయతీలో బాధితులతో కలిసి గ్రామ సభలో పాల్గొనున్నారు. వరదల కారణంగా నష్టపోయిన బాధితు లకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించే విధంగా రిసర్వే నిర్వహించి న్యాయం చేయనున్నారు. ఒక ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నారు.

భారీగా బ్యానర్లు ఏర్పాటు: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మొట్టమొదటిసారిగా ఉప ముఖ్యమంత్రి హెూదాలో రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో పర్యటించ నుండడంతో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన కూడలి వద్ద, దారి పొడవునా జోరుగా బ్యానర్లను ఏర్పాటు చేసి అధినేతపై

-2లో

ప్రజలకు అందుబాటులో ఉండాలి

అధికారులకు కమిషనర్ ఆదేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూడాలని కమిషనర్ వై ఓ నందన్ గురువారం మార్నింగ్ విసిట్లో భాగంగా 13వ డివిజన్ ఓంశాంతి నగర్, శంకరాపురం, అగాడి వీధి, మరియు కాగితాల పెంట శానిటేషన్ విభాగ అధికారులు, ఇంజనీర్ విభాగ అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ విభాగా అధికారులతో కలిసి పరిశీలించారు. ఓంశాంతి

-5లో

రాజధాని నిర్మాణం, అన్న క్యాంటీన్లకు రూ.2కోట్లు విరాళం

విశాలాంధ్ర - కమలాపురం : అన్నక్యాంటీన్, అమరావతి రాజధాని నిర్మాణానికి పలువురు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం సచివాలయంలో కలిసి చెక్కులు అందించారు. విజయవాడకు చెందిన పారిశ్రామిక వేత్త, డీఆర్ఎన్ ఠాగూర్ గ్రూప్ చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ అమరావతి రాజధాని, అన్న క్యాంటీన్ లకు కోటి రూపాయలు చొప్పున రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. కడప జిల్లా, కమలాపురం నియోజవర్గం కేంద్ర పరిధిలోని వీరపునాయునిపల్లె మండలం పాయసంపల్లెకు గ్రామానికి చెందిన ఎన్వీ నారాయణ రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రాజధానికి 5. 10,00,116 విరాళంగా అందించారు. రాజధానిలో భాగస్వామ్యం కావాలనే స్పూర్తితో, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్కు చేయూతను ఇవ్వాలనే మంచి ఆలోచనతో విరాళం ఇచ్చిన రవీంద్రనాథ్ ఠాకూర్, ఎన్వీ రమణారెడ్డిలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

ప్రజాసమస్యలు పరిష్కరిస్తా..

(మొదటి పేజీ తరువాయి) తీసు కొచ్చారు. ఆ సమస్య లు వెంటనే పరిష్కరి స్తానని ఆయన వారికి హామీ ఇచ్చా రు. రాయ చోటి పట్టణం గవర్నర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గయాజ్ భాషా కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్ర మంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. గాలివీడు మండలం నూలివీడులో జరిగిన చీపాటి శ్రీనివాసులురెడ్డి పల్లవి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం పంచాయతీ గొల్లపల్లిలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. మంత్రి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రూరల్ సీఐ : రాయచోటి పట్టణం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పిసిఆర్ ఫంక్షన్ హాల్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నీతి నిజాయితీగా నిక్కచ్చిగా వ్యవహరించాలని మంత్రి ఆయన సూచించారు.

విద్యార్థులకు న్యాయం జరగాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం బెల్లం మండి వీధికి చెందిన ఇద్దరు విద్యార్థులు బుధవారం విద్యుత్ ఘాతానికి గురైన సంఘటనలో వారిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం, మరో అబ్బాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వారికి న్యాయం జరగాలని బాధ్యుల పై చర్య తీసుకోవాలనితెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు కోరారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి తొందరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.ఇటువంటి ప్రమాదాలు జరగ కుండా విద్యుత్ శాఖ ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించి వేలాడుతున్న వైర్లను చక్కదిద్దడం, తర్వాత ఎక్కడైతే ఈ మెయిన్ లైన్లు పోతున్నాయో అక్కడ విపరీతంగా చెట్లు పెరగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, ఐ టి డి పి మరియు డాక్టర్ వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలుడిని పరిశీలించిన అఫ్జల్‌ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం బెల్లంమండీవీధిలో విద్యుత్ వైర్లు తగిలి బాలుడు మృతి చెందడం, మరోబాలుడు గాయ పడటం బాధాకరమని కడప కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ తెలిపారు. ఈ ఘటనపై పూర్తిగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరం బెల్లంమండీ వీధిలో ఇద్దరు బాలురు విద్యుత్ షాక్ కు గురైన చోటుకు వెళ్లి పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడి గురించి తెలుసుకుని, అతడికి అత్యవసర చికిత్స అందించా లని యాజమా న్యానికి సూచించారు మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాదపుటంచుల్లో కడప నియోజక వర్గం ఉందన్నారు. విద్యుత్ వైర్లు, ట్రాన్సుఫార్మర్లు ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారాయని అన్నారు, ప్రైవేటు వ్యక్తులు ట్రాన్సుఫార్మర్ల ను వారి స్థలాల్లో పెట్టుకోవాలని రోడ్లమీద పెట్టుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కడప నగరంలో ప్రతి ప్రాంతంలో ఈ పరిస్థితి ఉందన్నారు. దీనిపై పూర్తిగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ వైరుకు జియో వైరు తగిలి ఓ బాలుడు మృతిచెం దడం, మరో పిల్లవాడు పాక్షికంగా అంగవైకల్యం చెందడం బాధాకరమన్నారు. ప్రాణనష్టాన్ని పూడ్చలేం కానీ మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 20 లక్షలు నష్టపరిహారం గాయపడి వికలాంగుడైన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, చికిత్స పొందుతున్న బాలునికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా వైద్యం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

వయనాడ్ బాధితులకు విరాళాలు సేకరణ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : మరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వయనాడ్ బాధితులకు విరాళాల సేకరించినట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్.ఆగస్టిన్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం జమ్మల మడుగు పట్టణంలోని క్యాంబెల్ నర్సింగ్ కాలేజ్ మరియు హాస్పిటల్ లో విద్యార్థుల నుండి వైద్యులు నుండి విరాళాలు సేకరించారు. ఈ సం దర్భంగా మరియా చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్. ఆగస్టిన్ రాజ్ మాట్లాడుతు కేరళలో వయనాడ్ ప్రాంతంలో జరిగిన విపత్తులో ఎంతో మంది ప్రజలు ప్రాణాలు, ఆస్తులను కోల్పోయి నిరాశ్ర యులు అయినారని, అటువంటి వారి కోసం మానవతా దృక్పథంతో మన వంత సాయంగా చెయ్యాలన్నారు.జమ్మలమడుగు ప్రజల మరియు విద్యార్థుల నుండి విరాళాలు సేకరించటం జరుగుతుం దన్నారు.కావున ప్రతి ఒక్కరు దయ హృదయంతో సహకరించాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కేసీ.పామలేటి,మంచాల పుష్పరాజు, జగదీష్, సల్మాన్, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయంతం చేయండి

విశాలాంధ్ర-సంబేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా శుక్రవారం నుండి ప్రారంభించనున్న గ్రామ సభలను మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో విజయవంతం చెయ్యాలని ఎంపిడిఓ సునీల్ కుమార్ పేర్కొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసభలను గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శిల సహకారంతో అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు-ప్రణాళిక ప్రక్రియను రూపొందించుకోవడం జరుగు తుందన్నారు. అంతేగాక గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల పనిని కల్పించడంపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక సదు పాయాల కల్పనలో భాగంగా త్రాగునీటి సౌకర్యం,విద్యుత్, మరుగుదొడ్లు,డ్రైనేజీ,సీసీ రోడ్లు వంటి వాటిపై చర్చించడం జరుగుతుందన్నారు.

గ్రామాల అభివృద్ధికే గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి) ఈ మెటీరియల్ కాం పొనెంట్ చేసే అవకాశాలున్నాయి. రైతులకు అవసర మైన రహదారులు ప్రహరీలు, ఉద్యాన రైతులకు సంబంధించి ప్రోత్సాహాలు పశువులు మేకలకు సంబంధించి షెడ్లు ఏర్పాటు రైతులు పంట చేలలో జలాలు అభివృద్ధి చేయడానికి, పొలం గట్ల వెంబడి కందకాల ఏర్పాటు, చెరువుల్లో పూడికతీత పనులు గట్ల వెంబడి మొక్కల ఏర్పాటు వంటి వాటికి నిధులు మంజూరు చేస్తారు. గుర్తించిన పనులను ఉపాధి హామీ శాఖ ద్వారా బ్లూ ఫ్రాగ్ యాప్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులు వినియోగించనున్నారు. నీటి కాలువను నిర్మాణం చేయడానికి అవకాశం లేని ప్రదేశాల్ల సోకిపిట్ నిర్మాణం చేయడం ద్వారా పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని చెప్పబోతున్నారు. పంచాయతీ స్థలాన్ని గుర్తించి ఈ నిర్మాణం చేపట్టడానికి ఉపాధినిధులను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని చోట్ల పారిశుద్ధం మెరుగు పరచడానికి 5000 రూపాయలతో వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మాణాలకు నిధులు కేటాయించారు.

నేటి నుంచే గ్రామ సభలు: ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి జిల్లాలోని అన్ని గ్రామాలలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహిస్తారు. 100 రోజుల ప్రణాళికలో కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా మండల జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. సీసీఎల్ఏలో పని చేస్తున్న సమయంలో భూ సమస్యలను సంబంధించి ప్యాక్‌లను తయారుచేసి అన్ని మండలాల తాసిల్దార్లకు ఉన్నతాధికారులు పంపారు. సదస్సులకు వెళ్లే సమయంలో ఆర్ఓఆర్ వన్‌బి, అడంగల్ పాత ఆర్ఓఆర్ రీ సర్వే డేటా, పాత ఆర్ఓఆర్ రీ సర్వే డేటా ఆర్ఎస్ఆర్ విలేజ్ మ్యాప్ సెటిల్మెంట్ రికార్డ్ తదితర రికార్డులను అన్ని తీసుకొని వెళ్లాలని తాసిల్దార్లను ఆదేశించారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

విశాలాంధ్ర - కమలాపురం : నియోజక వర్గం కేంద్ర పరిధిలోని వల్లూరు మండలం పాపాగ్ని బ్రిడ్జి వద్ద పాపాగ్ని నదిలో అక్ర మంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సైసంజీవ రాయు డు తెలిపారు. తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో దాడు లు నిర్వహించామన్నారు. దాదాపు పది ట్రాక్టర్లు అదుపులోకి తీసు కొని స్టేషన్‌కు తరలించినట్లు సిబ్బంది తెలిపారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆగస్టు 15న ఢిల్లీలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎం అశోక్ యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ ఎస్ విభాగం తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ తన చాంబర్ నందు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ రమేష్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు లీలా వర్ధిని శివరామకృష్ణ పాల్గొన్నారు.

నేడు గ్రామ సభలు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 23న శుక్రవారం ప్రారంభించనున్న గ్రామసభలను మండలం లోని అన్ని గ్రామపంచాయతీల్లో విజయ వంతం చెయ్యాలని ఎంపిడిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామసభలను గ్రామ సర్పంచ్ అధ్యక్ష తన పంచాయతీ కార్యదర్శిల సహకారంతో అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో 2024-25 ఆర్థిక సంవత్స రంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు-ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. అంతేగాక గ్రామ పంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల పనిని కల్పించ డంపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామా ల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా త్రాగునీటి సౌకర్యం,విద్యుత్, మరుగుదొడ్లు, డ్రైనేజీ,సీసీ రోడ్లు వంటి వాటిపై చర్చించడం జరుగుతుందన్నారు.

..పవన్‌కళ్యాణ్ రాక

(మొదటి పేజీ తరువాయి)తమకున్న అభిమానాన్ని చాటుకుంటు న్నారు. రాజంపేట పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు,అతి కారి దినేష్,అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో భారీగా బ్యానర్లను ఏర్పాటు చేశారు.

పార్టీ కోసం సైనికుడిలా పని చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాపై నమ్మకం ఉంచి డివిజన్ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కోసం సైనికుడిలా పని చేస్తామని మహమ్మద్ బాష , జియాఉద్దిన్ అన్నారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి కి కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. మాకు అప్పగించిన 29 వ డివిజన్ కు మహమ్మద్ బాష, 30 వ డివిజన్ కు జియాఉద్దిన్ లను ఇంచార్జ్ లు గా నియమించినందుకు అప్పగించిన డివిజన్లో సైనికుడిలా పనిచేసే మంచి పేరు తెచ్చుకుంటామని తెలిపారు. సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు వీరిని స్థానిక డాక్టర్ ఖలీల్ బాష వీధి లోని 29,30 డివిజన్ ల ఉమ్మడి కార్యాలయంలో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాకిరా, రమేశ్ బాబు, ఇమ్రాన్,షేక్షా, ముజ్జుబా, నూర్, సమీర్, దావుద్,గౌస్ ఇరు డివిజన్ ల బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలు, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర- కడప: వేంపల్లి మండలం తాళ్ళపల్లె లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, ప్రజల కూ మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించి,లార్వా ను ప్రజల కూ చూపించడం జరిగినది. సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య. మాట్లా డుతూ ప్రజలు దోమ కాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవా లని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలని. అని పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశా లను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం, మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని సిద్దయ్య అన్నారు. కార్యక్రమములో జ్యోతి, సుజాతా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బి.కొత్తకోట వాసికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో బి.కొత్త కోట వాసికి తీవ్ర గాయాలై నట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. బి.కొత్తకోట పంచాయతీ వీధికి చెందిన జయప్రకాష్ రెడ్డి (48) సొంతపనిపై బుధవారం రాత్రి బైకులో మదనపల్లెకు వచ్చాడు. పని పూర్తయ్యాక బైకులో తిరిగి బి.కొత్త కోటకు వెళుతుండగా, మార్గ మధ్యంలోని కురబలకోట మండలం లోని సర్కార్ తోపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వ బోయి బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు చికిత్సలు అందించి అతని పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అయితే కుటుంబీకులు బాధితుని బెంగళూరుకి తరలించారు. ఘటనపై కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళపై పిచ్చి కుక్క దాడి

విశాలాంధ్ర -మదనపల్లి : మతిస్థిమితం లేని మహిళపై పిచ్చి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరి చింది. ఈ సంఘటన గురువారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రంలోనే చింతామణి తాలూకా, రాయలపాడు ఆర్టీసీ బస్టాండులో జరిగింది. మదనపల్లి ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు.. రాయలపాడు మండలం సోమందేపల్లె కు చెందిన సత్యప్ప భార్య రత్నమ్మ (55) ఆరోగ్యం బాగాలేక మతి స్థిమితం కోల్పోయింది. ఇంటి నుండి రాయల్పాడుకు వచ్చేసిన ఆమె ఆసుపత్రి సమీపంలోని బస్టాండ్ వద్ద బండమీద కూర్చుని ఉండగా ఒ పిచ్చి కుక్క వచ్చి రత్నమ్మ పై ఉన్నట్లుండి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి కుక్కను తరిమేసి బాధితురాలని చికిత్స కోసం రాయలపాడు 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉంది.

ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేయండి

మంత్రి సత్యకుమార్‌కు వినతి

విశాలాంధ్ర-కడప: వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు విజయవాడ భాజపా రాష్ట్ర కార్యాలయంలో వారధి పేరుతో ప్రజల నుండి వినతులు తీసుకునే కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి తో కలసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసి వినతి పత్రం అందిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అసమర్థత కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రి ని కోరినట్లుచెప్పారు.అలాగే తొమ్మిది మంది వైద్యులు ఉండాల్సి ఉండగా ఐదు మంది మాత్రమే ఉన్నారని మిగిలిన నలుగురిని నియమించి వేంపల్లి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. వేంపల్లి ప్రభుత్వ ఆసు పత్రి ఐదు మండలాలకు కూడలి ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కొరగా మంత్రి సానుకూలం గా స్పందించి త్వరలోనే అన్ని విభాగాలకు వైద్యులను నియమించడంతో పాటు వేంపల్లి లో ఉన్న కిడ్నీ రోగుల కొరకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శులు జంగిటి సుబ్బారెడ్డి,ప్రదీప్ రెడ్డి, భాను ప్రకాష్, బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు బత్తల పవన్ కుమార్, బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జా రోషన్న రమణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పులివెందుల: కోల్‌కతాలో ఆర్ జి కార్ కళాశాలలో వైద్య విద్యార్థిని మౌమితపై పాశవి కంగా హత్యాచారం చేసి ఆపై అత్యంత కిరాతకంగా హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్ గోష్ రాజీనామా చేసినప్పటికీ తిరిగి ఆయనకు మరోచోట పోస్టింగ్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించా రు. ఈ ఘటనకు ప్రధాన భాగ్యుడుగా గుర్తించిన సంజయ్ రాయ్ ను మరింత లోతుగా విచారిస్తే వాస్తవాలు బయటికి వచ్చే అవకాశం ఉందన్నారు. హత్యాచార ఘటనలో సంజయ్ తో పాటు మరి కొంతమంది పాల్పడినట్లు పోస్టుమార్టం లో వెల్లడవుతున్నట్లు తెలిసిందని తెలిపారు. ఈ ఘటన పట్ల భారత అత్యున్నత న్యాయ స్థానం స్పందించి సుమోటోగా కేసు నమోదు చేయ డం, విచారణకు సిబిఐ ని ఆదేశించడం శుభ పరిణా మం అన్నారు. వీలైనంత త్వరలో అత్యాచార ఘటన కు సంబంధించిన అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ఇలాంటి దురదృష్టకర సంఘటనలు భారతదేశంలో ఎక్కడ చోటు పునరావృతం కాకుండా ఆయా రాష్ట్రాల పాలక ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలీస్ వాహనం ఢీకొని చేనేత కార్మికునికి గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి : పోలీస్ వాహనం ఢీకొని చేనేత కార్మికుడి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె మండలం లో గురువారం సాయంత్రం జరిగిన ఘటనపై తాలూకా సిఐ కళా వెంకట రమణ తెలిపిన వివరాలు.. కురబలకోట మండలం, వనమ రెడ్డి గారి పల్లి పంచాయతీ, పెద్దపల్లి కు చెందిన చేనేత కార్మికుడు సి రాఘవరెడ్డి (60) సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో మదనపల్లి మండలం లోని సిటిఎం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న పాతూరుకు వెళ్ళాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వే గేటు వద్దకు రాగానే పోలీస్ కారు వేగంగా వచ్చి చేనేత కార్మికుడిని ఢీకొంది. ఈ ప్రమా దంలో తలకు బలమైన గాయాలు తీవ్రంగా గాయ పడిన బాధితున్ని 108లో జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించారు. నేతన్న ఆరోగ్యం మరింత విక్షమించడంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతన్ని తిరుపతి రుయాకు తరలిం చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నేడు 13 పంచాయతీల్లో గ్రామసభలు

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్ర వ్యాప్తంగా నేడు 13,326 పంచాయతీల్లో ఏకకాలంలో గ్రామ సభల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది .రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గ్రామ సభల ప్రాముఖ్యాన్ని వివరించేలా సభల నిర్వహణ.గ్రామ సభల లక్ష్యం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యం చేపట్టారు. అంతటి బృహత్తర కార్యక్రమాన్ని మైదుకూరు మండల పరిధిలో గల 13 పంచాయతీల్లో కూడా తప్పనిసరిగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలనీ మైదుకూరు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ ఏర్పాట్లు ప్రజలకు తెలియజేశాలా దండోరా, టాం టాం, సభ యొక్క వివరాలని అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ గోవిందు, చంద్రమౌళి, కిరణ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా స్థానిక తెలుగంగ కాలనీలో ఉన్నటువంటి కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల లో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ విద్యార్థుల చేత కేకు కోసి పంచిపెట్టారు. జన్మదిన పురస్కరించుకుని పర్యావరణాన్ని కాపాడాలని ఉద్దేశంతో పూల మొక్కలను విద్యార్థుల చేత స్కూల్ ఆవరణలో నాటించారు. ఈ కార్యక్రమంలో గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి, చిరంజీవి యువత అధ్యక్షులు గోశెట్టి రామ గోవిందు, కృష్ణమూర్తి, విశ్వేశ్వరయ్య, శ్రావణ్, విజయ్, కరిముల్లా, సుమంత్, భరత్. చిరంజీవి అభిమానులు జనసేన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : కేంద్ర పరిధిలోని విరాట్ లాడ్జిలో అనుమానా స్పదంగా వ్యక్తి మృతి చెందిన ట్లు స్థానిక బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వివరాల్లో వెళితే మైదుకూరు మండలం పరిధిలో ఉన్న భూమాయపల్లి గ్రామ సమీపంలో లోనే కొత్తపల్లి గ్రామాన్ని సుధాకర్ రెడ్డి 55 అనే వ్యక్తి బ్రహ్మంగారి మఠం పైకి వచ్చి విరాట్ లాడ్జిలో నందు అనుమానాస్పదం మృతి చెందినట్లు సమాచారం తెలియడంతో హుటాహుటిన కొట్టిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ వారి సిబ్బందితో వివరాలు సేకరించి మృతదేహాన్ని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంచినా మ తరలించి వారి బంధువులకు అప్పజెప్పి మృతుడు మరణం కారణాలపై రారా తీస్తూ కేసు దర్యాప్తును వేగవంతం చేస్తున్నాడు పూర్తిగా తెలియాల్సింది ఉంది.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎమ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎమ్ రామ కృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఆర్‌టిసి పరంగా వారి సమస్యలు తెలుపుకునేందుకు ఇదో చక్కటి అవకాశం అన్నారు. వారి సమస్యలు విన్నవించుకునేందుకు నెంబర్ 9959225780 కు చేయాల న్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

5వ రోజుకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం సైదాపురంలో చేపట్టిన భాగవత పఠనం 5వ రోజుకు చేరినట్లు భాగవత భక్త సమాజం నిర్వాహకులు తెలిపారు. వారం రోజుల పాటు ఈ భాగవత పఠనం కొనసాగుతుందని తెలిపారు. వర్షాల కోసం అలాగే లోక కల్యాణం కోసం ఇటువంటి పవిత్రమైన భాగవత పఠనం చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

నామినేటెడ్ పదవి రేసులో షబ్బీర్..

విశాలాంధ్ర-కడప: వేంపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు షబ్బీర్ నామినేటెడ్ పదవి రేసులో ఉన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ అనేక విశిష్టసేవలం దించారు. టీడీపీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. టీడీపీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో షబ్బీర్ ముందంజలో ఉంటారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. పార్టీని వెన్నంటి ఉండటమే కాకుండా బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేశా రు. వేంపల్లె మండలంలో టీడీపీ కేడర్‌ను విస్తృతపర చడంలో షబ్బీర్ దిట్టగా పేరుంది. ప్రత్యర్థి పార్టీల నాయకు లు ప్రలోభాలకు గురిచేసినా వాటిని ఏ మాత్రం లెక్కచేయని షబ్బీర్ టీడీపీకే అంకితభావంతో చిత్తశుద్ధితో సేవలందించారని ఆపార్టీ వర్గీయులు చెబుతున్నారు. ఇలా ఏళ్ల తరబడి టీడీపీ కోసం అహర్నిశలు కృషి చేసిన షబ్బీర్ నామినేటెడ్ పదవికి అన్ని విధాలా అర్హత సంపాదించు కున్నారని పలువురు టీడీపీ నాయకుల వ్యాఖ్యానిస్తున్నా రు. ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నామినేటెడ్ పదవులను నియమించనుంది. ఈ నేపథ్యం లో షబ్బీర్‌కు కూడా నామినేటెడ్ పదవి కేటాయిస్తే బాగుంటుందని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడు తున్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు షబ్బీర్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు కోరారు.

నేడు వైవియూ ముట్టడి

ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన వైవియు ఇంచార్జ్ విసి ఆచార్య కె కృష్ణారెడ్డిని తొలగించాలని 23న వైవియూ ముట్టడి చేపడుతున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ అఖిల భారతి విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి జి. వలరాజు తెలిపారు. గురువారం నగరంలోని పలు డిగ్రీ కళాశాలలలో కర పత్రాలు పంపిణీ చేసి ముట్టడికి రావాలని విద్యార్థులను కోరారు. వైవియు ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు లైంగిక వేధింపులకు పాల్పడి ఆయన పైన విచారణ కమిటీ కూడా వేశారని విచారణ కమిటీ కూడా ఆయన హోదా కు తక్కువ స్థాయి కలిగిన వారిని విచారణ కమిటీకి వేసుకొని తూతూ మంత్రంగా విచారణ జరిపించారని తన అనుకూలమైన వారిని విచారణ కమిటీలో వేయించుకున్నారన్నారు. కమిటీ లో ఉన్నవారికి ఆయన ఇన్చార్జి విసిగా రాగానే పదవులు కట్టబెట్టారన్నారు. తక్షణమే ప్రభుత్వం నియామకాన్ని విరమించు కోవాల న్నారు. ఈనెల 23న వైవియూ పరిపాలన భవనాన్ని ముట్టడి చేస్తున్నామని విద్యార్థులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

.. ప్రత్యేక నిఘా

(మొదటి పేజీ తరువాయి) ఆదేశిం చారు. బహిరంగ మద్యపానం అరికట్టడం వలన నేరాలు తగ్గుతాయని ప్రజలకు పోలీసులపై నమ్మ కం పెరుగుతుందన్నారు. శాంతి భద్రతలను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకునేందుకు చర్యలు తీసుకొని, రౌడీ షీటర్లు కు కౌన్సిలింగ్ ఇవ్వాల న్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమా లు పోలీస్ అధికారులు నిర్వహించాలన్నారు. చోరీలు జరక్కుండా పోలీస్ గస్తీ ముమ్మరంగా చేయాలని పోలీసులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతిరోజు కాలనీలను మరియు గ్రామాలను సందర్శించి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప , ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధికి ఊపిరి

నేడు 17 పంచాయతీల్లో గ్రామసభలు – సభల్లో పాల్గొనండి : ఎమ్మెల్యే ఆది, టీడీపీ బాధ్యులు భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రణాళిక పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త గా గుర్తించిన పనులు, వాటి ప్రగతి, శ్రామికు లకు వేతనం గిట్టుబాటు తదితర అంశాలపై గ్రామ సభలను నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఒక్కరోజులోనే ఎర్రగుంట్ల మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. అక్రమాలు జరిగితే ప్రజలు తెలిపే వీలుంటుం దని తద్వారా ప్రజాధనం కాపాడేందుకు ఆస్కారం ఉంటుం దని భావిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో పదుల సంఖ్య లో వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేందుకు వీలుంది. కాలువల నిర్మాణం, కొత్త పంటకాలువల తవ్వకం, పూడికతీత, నర్సరీల పెంపకం, పశువులు రాకుండా రక్షణ కందకాలు, రైతుల భూముల్లో పొలం కుంటల నిర్మాణం, భూమి చదును వంటి పలు రకాల పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పటికే గుర్తించిన పనులను చేస్తున్నా రు. చేపట్టిన, చేస్తున్న, చేపట్టబోయే పనుల పై గ్రామసభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు. ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు వస్తే పరిగణలోకి తీసుకొని పరిష్కరిస్తారు. ఉపాధి చట్టంపై వేతన దారుల్లో అవగాహన ఉండడం లేదు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదిలో నూరు రోజులు పని కల్పించాలి. పక్షం రోజుల్లో వీరు పనులు పొందొచ్చు. పని కల్పించలేకపోతే ఉపాధి కోరినప్పటి నుంచి అధికారులు వేతనం చెల్లించాలి. రోజువారి కనీస వేతనం రూ.300లుగా ప్రభుత్వం నిర్ణయించింది.

గ్రామసభల్లో పాల్గొనండి- ఆది, భూపేష్: ప్రతి పంచాయతీలో నేడు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్థానిక ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి , నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు సూచించారు.

డాక్టర్ల ఆందోళనకు జీజీహెచ్ సిబ్బంది మద్దతు

విశాలాంధ్ర -కడప : కడప జీజీహెచ్ రిమ్స్ అసుపత్రి వద్ద డాక్టర్లు చేస్తున్న ఆందోళనకు జీజీహెచ్ రిమ్స్ పరి పాలన విభాగం సిబ్బంది మద్దతు తెలిపారు. గురువారం రిమ్స్ లో వైద్యులు ఆందోళనలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తా లో మహిళా డాక్టర్ ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశం మొత్తం విచారించాల్సిన సంఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు సంఘటనను ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు బయటకు వెళ్ళితే రక్షణ లేని పరిస్థితి నెలకుని ఉన్నదని పేర్కొన్నారు. చట్టాలు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. మహిళలు రాత్రింబవళ్లు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు మారాల్సిన అవసరం ఉందని చెప్పారు.మహిళల రక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళల రక్షణ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ రిమ్స్ ఆర్థోపెడిక్ విభాగం ఇంచార్జ్ విభగఅధిపతి డాక్టర్ రామమనోహర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్లు డాక్టర్ మధుసుదన్ రెడ్డి,ఆనంద్, కార్యక్రమంలో రిమ్స్ పరిపాలన విభాగం ఆఫీస్ సూపరింటెం డెంట్లు ఎస్. సునీత,మేధర సుబ్బయ్యలు, సీనియర్ అసిస్టెంట్లు రవిశంకర్, వెంకటేష్, ఉమాదేవి, నరేంద్ర, శామల ,ఎం ఆర్డీ సెక్షన్ విభాగం సిబ్బంది రాధిక,ప్రవల్లిక,నాగరాజమ్మ, జూనియర్ అసిస్టెంట్లు ఏ.మునీంద్ర,ప్రభుకర్, శేసిదర్,అటెండర్లు నాగేంద్ర ,శంకర్,అలీ, ప్రతాప్ మరియు శానిటేషన్ సిబ్బంది మరియు ఎఫ్ ఎన్ ఓ లు పాల్గొన్నారు.

ఆడపిల్లలను బాగా చదివించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆడపిల్లల్ని చులకనగా చూడకుండా బాగా చదివించాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. గురువారం కోనంపేట అంగన్వాడీ కేంద్రంలో బేటి పడావో, బేటి బచావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ప్రతి గర్భవతికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేయించుకోవాలని పౌష్టిక ఆహారాన్ని పొందేటప్పుడు ఫేస్ యాప్ ద్వారా పొందాలన్నారు. ప్రతిరోజు గర్భవతులకు ఆకుకూర లో పప్పు దినుసులు పాలు గుడ్లు అందించాలన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయకుండా బాగా చదివించాలని వారికోసం కస్తూరిబా గాంధీ విద్యాలయాలు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎలంపూరి హైమావతి దాద్ బి తులసమ్మ అంగన్వాడి వర్కర్లు గర్భవతులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిని దర్శించుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వీరబ్రహ్మేంద్ర స్వామివారు ఆల యాన్ని దర్శించుకున్న, జిల్లా అడిషనల్ ఎస్పీ సుధా కర్ కుటుంబ సమేత బ్రహ్మం గారిని దర్శించు కున్నా రు. ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికా రు. బ్రహ్మంగారి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వ హించారు. తీర్థ ప్రసాదాలు అందించి పూలమాలతో సాలువలతో సత్కరించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ కాలజ్ఞానం కర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి దర్శించుకోవ డం సంతోషంగా ఉందన్నారు.. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారైన మనవ రాలు ఆయన జగన్మాత ఈశ్వరి దేవిని దర్శించుకుని పోలేరమ్మ గుడి స్వామి నివాసం దర్శనం జరిగింది అన్నారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు కర్త సుబ్ర హ్మణ్యం, చెన్నారెడ్డి, మెడికల్ స్టోర్ వీరారెడ్డి, చంద్రా ఓబుల రెడ్డి, పాల్గొని ఆయన సన్మానం చేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి

విశాలాంధ్ర-గాలివీడు : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రవాణా విభజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలోని నూలివీడు పంచాయతీలోని వడ్లపల్లికి చెందిన శ్రీనివాసులు రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామాల అభివృద్ధి చెందడానికి నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఫరీద్ భాష,మహమ్మద్ రియాజ్, శ్రీనివాస్ రాజు,పొట్టి జగన్నాథరెడ్డి,రైతు సంఘం కార్యదర్శి వెంకట శివారెడ్డి, బ్యాంకు శీను,కృష్ణ ఆంజనేయులు,శేషాచలం, హాఫీ జుల్లా, అమానుల్లా, గౌస్,షబ్బీర్, యోగాం జుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తూకాలలో అవకతవకలు జరిగితే చర్యలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: నిత్యవసర సరుకుల తూకాలలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని కొలతలు,తూనికల శాఖ కడప అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రా రెడ్డి పేర్కొన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లి పౌరసరఫరాల గిడ్డంగిని ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ తూకాలు వేసే పరికరాన్ని బస్తాలతో నింపి తూకాలు సరిగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. చౌక దుకాణం డీలర్ ని గోదాముకు పిలిపించి గోదాము ఇన్చార్జి సమక్షంలో నిత్యవసర సరుకులను సరిగా తూకాలు వేసి ఇస్తున్నారా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క చౌక దుకాణానికి 100 శాతం తూకాలు వేసి నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని గోదాము ఇంచార్జ్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జ్ మల్లికార్జున బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.. ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)తెచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపా రు. ఈ నేపథ్యంలో రాజంపేట మండలంలోని బోడిగుంటపల్లి గ్రామంలో ఉచిత ఇసుక త్వరలో లభ్యం కానుందని తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు చేసేందుకు 08561-293006 టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పనిచేస్తుంది రాష్ట్ర రవాణా, క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి లోని అనంతపురం గొల్లపల్లె గ్రామంలో శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ రోడ్లు త్రాగు నీరు ఉపాధి హామీ పథకం వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని,ఈ సమస్యలను త్వరితగతినే పరిష్కరిస్తామని,తాగునీటి కోసం మంచినీటి పథకం బోర్లు వేశామని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిష్కరిస్తామన్నారు.ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పథకం పనులు కల్పిస్తామని ఇచ్చిన హామీలలో వృద్ధులకు 4000 పెన్షన్ అందించామని ప్రతి పథకం ప్రజలకు అందేటట్లు చూస్తున్నామన్నారు. అనంతరం ప్రజలు తమ సమస్యల గురించి వినతలు అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకుడు పాపయ్య డాక్టర్ షఫినాయక్ ఆరిఫుల్లా చెల్లు శ్రీనివాసులు శివ రామాంజనేయులు కాంట్రాక్ట్ వెంకటరామరాజు రామచంద్ర చలపతి గంగయ్య కావలి ఆంజనేయులు ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఇంటర్నేషనల్ కళ్యాణ మండపం దగ్గర టైటానిక్ బిల్డింగ్ వద్ద విద్యుత్ షాక్ తో ఒక చిన్నారి చనిపోయి, మరో చిన్నారి గాయపడిన ఘటనలో సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం ఎస్బి అంజాద్ భాష డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుం బాలను ఆయన పరామర్శించి ఓదార్చారు. రిమ్స్ మార్చురీలో ఉన్న బాలుడి మృతదేహాన్ని సందర్శించి అంజాద్ భాష నివాళులర్పించారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుని పరామర్శించి,వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మృతి చెందిన బాలుడు కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం తక్షణ చెల్లించాలని డిమాండ్ చేశారు ఇది చాలా దురదృష్టకరమైన సంఘటనని దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి అన్నారు. మూడు రోజులుగా అక్కడ విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు తమ దృష్టికి ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన వివరించారు ఈ ఘటన చాలా బాధాకరమని తమను ఎంతగానో వేదన గురిచేసిందని అంజద్భాష చెప్పారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)నగర్ నందు పరిశీలిస్తూ రోడ్లు మరియు డ్రైనేజీ యొక్క అభివృద్ధి పనులను పరిశీలించారు. సానిటేషన్ విభాగ సెక్రటరీలతో మాట్లాడుతూ వార్డు నందు పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు చెత్త పాయింట్లను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రోడ్ ఎంక్రోచ్మెంట్స్ ఉన్న వాటిని తక్షణమే తొలగించు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. శంకరాపురం నందు ఉన్నటువంటి కేసీ కెనాల్ రోడ్డు పరిశీలిస్తూ డ్రైన్ మొత్తం అంతా కూడా శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సినదిగాఅధికారులకు ఆదేశించారు. ఎంక్రోచ్మెంట్స్ ఉన్నవారికి తక్షణమే నోటీసులు జారీ చేస్తూ పూర్వం ఇచ్చినటువంటి నోటీసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ప్లానింగ్ అధికారులు శానిటేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -మైలవరం: గ్రామలలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం తో అణచివేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసులను ఆదేశించారు. గురువారం ఉదయం మండలంలోని మైలవరం, తలమంచిపట్నం పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మైలవరం, తలమంచిపట్నం పోలీస్ స్టేషన్లలో రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, గంజాయి నిర్మూ లనకు నిర్దేశించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళి కను తప్పనిసరిగా అమలు చేయాలని అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచి గంజాయి విక్రయాలు అరికట్టాలని ఆదేశించారు. మట్కా క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా నిఘా ఉంచి అరికట్టాలని పేర్కొన్నారు. అసాం ఘిక కార్యక్రమాలకు సంబంధించి ప్రజలు పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తలమంచి పట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను పరిశీలించి త్వరగా వాహనాలను డిస్పోజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జమ్మలమడుగు రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి ని ఆదేశించారు. బహిరంగ మద్య పానం అరికట్టడం వలన నేరాలు తగ్గుతాయని, ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుం దన్నారు. నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) పై అవగాహన పెంపొందించు కోవాలని జిల్లా ఎస్.పి సూచించారు. క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని నిర్లక్ష్యం గా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. శాంతి భద్రతలను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడాలన్నారు. చోరీలు జరగకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలని అలాగే విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజూ కాలనీలను, గ్రామాలను సందర్శించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని అసాంఘిక కార్యక్రమాలు, రౌడీ మూకల సమాచారం ప్రజల నుండి తీసుకోవాలన్నా రు.ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి, మైలవరంపోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రెడ్డి సురేష్, తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డిపాజిట్లపై అధిక శాతం వడ్డీ- తక్కువ వడ్డీతో రుణాలు: ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సహకార బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన బ్రాంచ్ ను గురువారం ఎమ్మెల్యే ఎర్రగుంట్లలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు, ఖాతాదారులకు మరింతగా సేవలందించేందుకు వీలుగా మండలానికొక సహకార బ్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటి వరకు కమలాపురం బ్రాంచ్కు సంబంధించిన తిప్పలూరు, సున్నపురాళ్లపల్లె, వీరపునాయునిపల్లె మండల పరిధిలోని గడ్డంగుంటపల్లె సహకార పరపతి సంఘాలు నేటి నుండి ఎర్రగుంట్ల బ్యాంకు పరిధిలోకి వచ్చాయని ఎమ్మెల్యే వివరించారు. సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఎర్రగుంట్ల, ముద్దనూరులో నూతన బ్రాంచ్లు ప్రారంభించడం సంతోషకరమన్నా రు. ఈ బ్యాంకులో నగదు డిపాజిట్ చేయడం ద్వారా అధిక శాతం వడ్డీ పొందవచ్చునని అలాగే ఇక్కడ తక్కువ వడ్డీతో రుణాలు పొందే వెసులుబాటు ఉందన్నారు. బ్యాంకు సీఈఓ రాజామణి మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కన్నా ఇక్కడ తక్కువ వడ్డీతో రుణాలు పొందచ్చునని డ్వాక్రా సంఘాలకు సైతం ఈ అవకాశం ఉందన్నా రు. గతంలో జాతీయ వ్యవసాయ గ్రామీణ భివృద్ధి బ్యాంకు (నాబార్డు) అనుమ తితో సహకార బ్యాంకులు ఏర్పాటయ్యేవని రెండేళ్ల క్రితం రిజర్వు బ్యాంకు (ఆర్బిఐ) ఈ నిబంధనలను సడలించి దన్నారు. ఇప్పుడు కొత్తబ్యాంకు శాఖ ఏర్పాటుకు ఆర్బిఐ అనుమతి కావాలని ఈ మేరకు మండలానికొక సహకార బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆమె వివరించారు. ఆ మేరకు అనుమతులు రాగానే ప్రక్రియ ప్రారంభం వుతుందని సీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్రెడ్డి, కమీషనర్ రామకృష్ణ, మండల తాహసీల్దార్ శోభన్బాబు, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏజీఎం నారాయణరాజు, డీపీడీఎం వీరశంకర్, బ్రాంచ్ మేనేజర్ షకీలాబాను అధికారులు, పాల్గొన్నారు.

...చేరువలో కరవు ఛాయలు

(మొదటి పేజీ తరువాయి) సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఏడాది నైరుతీ రుతుపవనాలు ముందస్తుగానే ప్రవేశించాయి. ఖరీఫ్ ఆరంభంలో వచ్చిన వానలు మటుమాయమయ్యాయి. అరకొరగా వచ్చిన వానలు సాగుకు ఏ మాత్రం ఉపయోగపడలేదని రైతులు చెబుతున్నారు. ఈ దఫా ఖరీఫ్లో వేరుశనగతో పాటు వివిధ రకాల పంటలు వేశారు. ప్రస్తుతం పైర్లు చివరిదశకు చేరాయి. ఇంత వరకు ఎదురుచూసిన రైతుకు సరైన వానలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 1,67,909 ఎకరాల సాగు విస్తీర్ణం కాగా కేవలం 37662 ఎకరాలల్లో మాత్రమే సాగు కనిపిస్తోంది. అంటే 23శాతం మాత్రమే సాగు చేపట్టారు. అలాగే అన్నమయ్య జిల్లాలో 1,61, 220 ఎకరాలు సాగు విస్తీర్ణంకాగా 30340 ఎకరాలల్లో సాగు కనిపిస్తోంది. ఇక్కడ కూడా కేవలం 19శాతం మాత్రమే సాగు కనిపిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలో అధికారిక గణాంకాలను బట్టి చూస్తే సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినట్లు స్పష్టమవుతోంది. ఇకపోతే అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం ఇంత వరకు రైతు పెట్టుబడి కింద రూ.20వేలు అందిస్తామని ప్రకటించినా ఇంత చిల్లిగవ్వ కూడా చెల్లించలేదు. ఎన్డీయే కూటమి అధికారం చేపట్టి రెండునెలలు కావస్తోంది. ఖరీఫ్ సీజన్ కావడం తో రైతుకు ఆర్థికపరమైన అవసరాలు ఉంటాయి. సమయం సందర్భం రావడంతో రైతులు రైతు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం నుంచి స్పష్టత లేదని రైతులు చెబుతున్నారు. ఇకపోతే వర్షాలకు శ్రావణమాసం అని భావించినా ఆ మేరకు వరుణుడు కరుణించలేదు. ఈ మాసం కూడా సగభాగం పూర్తయింది. ఇక సగభాగం మాత్రమే మిగిలింది. ప్రతి రోజు ఆకాశం మేఘావృతమవున్నా అవి కర్పూరంగా కరిగిపోతున్నాయి. ఇంకా శ్రావణమాసం రెండు వారాలు ఉంది. ఈ లోపు మంచి వర్షాలు కురవాలని ఆశిద్దాం. వరుణుడు కరుణించని పక్షంలో దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఖరీఫ్ రైతుకు అన్ని విధాలా మేలు జరగాలని ఆశిద్దాం.

ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి వైవియు దరఖాస్తులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సు లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిధిలోని ఏపీ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ రాయల్టీ ఇన్స్పెక్టర్, జియాలజిస్ట్ గా అర్హత పొందవచ్చున్నారు. ఇంకా ఏపీఎస్ఆర్ఏసీ, ఏపీ ఎస్ ఎమ్ డి సి , ఏపీ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి సంస్థలలో అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే లెక్చరర్ పోస్టులకు అర్హులన్నారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్లో లెక్చరర్గా, సెంట్రల్ గవర్నమెంట్ ఓ ఎన్ జి సి, జి ఏ ఐ ఎల్ , సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, బిపిఎల్ , ఇస్రో తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 24వ తేదీ లోపు ఓపిఎండిసి వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర సందేహాలకు 8985597 928 సెల్ నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

సెప్టెంబర్ 6 నుంచి బాలాలయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రి అయిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు బాలాలయం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. గర్భాలయం జీర్ణోద్ధరణ కోసం బాలాలయం చేపడుతున్నట్లు తెలిపారు.

ఆంగ్లభాషలో బోధన నైపుణ్యాలపై బ్రోచర్ విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన జిల్లాలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లభాషలో బోధన నైపుణ్యాల మీద వర్క్ షాప్ (కార్యశాల) ని నిర్వహిస్తున్నట్లు కార్యశాల సమన్వయకర్త డా. జయంత్ కశ్యప్ తెలిపారు. వైవీయూలోని ఆర్ట్స్ బ్లాక్ లో జరిగే ఈ కార్యశాలకు సంబంధించిన బ్రోచర్ ను కులసచివులు కళాశాల (ప్రధానాచార్యులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య కె. గంగయ్య , ఆంగ్లశాఖ విభాగాధిపతి ఆచార్య డా. జె. మెర్సీవిజేత, కార్యశాల సమన్వయ కర్త డా. జయంత కశ్యప్, అకాడెమిక్ కన్సల్టెంట్ పి. చిట్టిబాబు, డా. వై. హరిబాబు పాల్గొన్నారు. కార్యశాల సంబంధించిన పూర్తి సమాచారం యోగివేమన యూనివర్సిటీ వెబ్సైట్లో లభ్యమవుతుందన్నారు. ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ (ఇఫ్లూ)రిజిస్ట్రార్ ఆచార్య కె.నరసింహారావు, విషయ నిపుణులు ఆచార్య ఆర్. కిషోర్ కుమార్, జయరాజు కార్యశాల కు హాజరవుతున్నారని తెలిపారు.

నేడు గ్రామ సభలో పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: నేడు శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:30 కు గ్రామ సభ కార్యక్రమం నిర్వహింపబడునని ఇందులో భాగంగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గ్రామ సభలో పాల్గొంటారని పీలేరు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి తెలిపారు గ్రామ సభలో పీలేరు పీలేరు పరిసర ప్రాంతాలలోని ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అలాగే వివిధ శాఖ అధికారులు అందరూ హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ఐఈఈఈ రెలిబిలిటీ సొసైటీ చాప్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు ఐఈఈఈ రెలిబిలిటీ సొసైటీ చాప్టర్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అబుదాబిలోని సి.పే.ఎక్స్ లో డేటా ప్రొటెక్షన్ రెస్పాన్సిబుల్ ఏ.ఐ ప్రాక్టీస్ లీడ్ శ్రీ సుకిరామన్ మణివనన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఐఈఈఈ రెలిబిలిటీ సొసైటీ చాప్టర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఐఈఈఈ మెంబెర్ షిప్ చాలా ముఖ్యమని, విద్యార్థులు ప్రతి ఒక్కరు మెంబెర్ లు గా స్వీకరించాలని ఆయన అన్నారు. ఐఈఈఈ అనేది మానవాళి ప్రయోజనం కోసం సాంకేతికతను అభివృద్ధి చేయడానికి అంకితమైన ప్రపంచంలోనే అతిపెద్ద సాంకేతిక వృత్తిపరమైన సంస్థ అని, ఐఈఈఈ మరియు అందులోని సభ్యులు ప్రచురణలు, సమావేశాలు, సాంకేతిక ప్రమాణాలు మరియు వృత్తిపరమైన మరియు విద్యా కార్యకలాపాల ద్వారా గ్లోబల్ కమ్యూనిటీని పెంచేందుకు దోహద పడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత టెక్నాలజీ డెవలప్మెంట్ కు తగట్టుగా విద్యార్థులు మెరుగడానికి ఇది చాలా ముఖ్యమని ఆయన అన్నారు. మల్టీ డిసిప్లినరీ పరిశోధనలు దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని, విద్యార్థులు వీటిపై దృష్టిపెట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ పాల్గొన్నారు.

ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి

కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ ప్రైమ్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి 18 మంది కార్మికులు మృతిచెందడంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మరిణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని , మృతులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రమాదాలకు కారణమైన కంపెనీలపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించేటట్లు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

మెగాస్టార్ చిరంజీవికి యువ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని గురువారం నాడు మెగాస్టార్ చిరంజీవి, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, యువ నాయకులు రితేష్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన యువ నాయకులు భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవికి బద్వేల్ యువ నాయకుడు రితీష్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు నియోజకవర్గ యువ నాయకుడు భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఆయనకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వివాహ వేడుకలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కంచెన్న గారి పల్లె గ్రామానికి చెందిన చెన్నం వీరారెడ్డి కుమారుని వివాహ వేడుకలో డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. అనంతరం పలువురితో కలిసి ఆయన ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, టీఎన్‌టీయూసీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళపాక వినోద్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో దళితులు అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి గా ఉద్యమాలే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళపాక వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో తాను ప్రధాన కార్యదర్శి గా పని చేసి దళితుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని చెప్పారు రాష్ట్రంలో దళితులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా ఉద్యమించి పరిష్కరించే దిశగా పని చేస్తామని చెప్పారు దళితులు విద్య, వైద్య ఆరోగ్య విషయాల్లో వెనుక బడి ఉన్నారని వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు తనను రాష్ట్ర అధ్యక్షుని గా ఎన్నుకున్న సంఘానికి వినోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు రామాంజి ఇమ్మానుయేలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నం వెంకట రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లికట్ల సాగర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల చిన్న ఓబన్న, కడప జిల్లా అధ్యక్షులు కిరణ్, ఆళ్లగడ్డ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవే దైవ సేవ

- సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజసేవే దైవ సేవ అని మానవ సహాయమే మాధవ సేవ అని సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వారోత్సవాల భాగంగా గురువారం కడపలో భారీ ఎత్తున శాంతి ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థుల నిద్దేశించి డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సమాజానికి మనం అండదండగా నిలవాలని అప్పుడే శాంతి సౌకర్యాలు వెల్లివిరుస్తాయని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో 2004వ సంవత్సరంలో మానవతా సంస్థ ఆవిర్భవించిందని రాష్ట్రవ్యాప్తంగా 119 శాఖల్లో దాదాపు 80000 మంది పైగా సభ్యులతో ఈ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అని ప్రభాకర్ పేర్కొన్నారు. మానవతా సంస్థ ఆపదలో ఉన్నవారికి తామున్నామంటూ వారికి ఆదుకుంటూ వివిధ రకాల సేవలను అందిస్తుందని కొనియాడారు. ఉచిత అంబులెన్సులు, శాంతి రథాలు, బాడీ ఫ్రీ, పేద విద్యార్థులకు సహాయం లాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు మానవతా సంస్థ చేస్తోందని, అందుకు ఈ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి, డైరెక్టర్ రామాంజనేయరెడ్డి కారకులని తెలిపారు. ఈ శాంతి ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతోపాటు మానవతా కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కసిరెడ్డిని అభినందించిన మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-గాలివీడు: తన అభిమాని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే గాలివీడు మండలం నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తానని గతంలో మొక్కుకున్న కసిరెడ్డి శివారెడ్డి పాదయాత్రను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం సాయంత్రం రంగంపేట సమీపంలో పాదయాత్రగా వెళు తున్న కసిరెడ్డి శివారెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన మీద ఉన్న గౌరవంతో ఎంతకష్టమైనా కాలినడకన పాదయాత్రగా గాలివీడు మండలం నుంచి తిరుమలకు పాదయాత్ర చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువుల వాడకం నిషేధించాలని

కమీషనర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల వాడకం నిషేధించాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థలతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీరోడ్డు, రాజీవ్ సర్కిల్, శివాలయం కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయం కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వాడకం వలన కలిగి నష్టాలపై నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వద్దు-పర్యావరణం ముద్దు అని ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. అదేవిధంగా రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిషేధించాలన్నారు.

యశ్వంత్ నాయక్ మృతికి ఘన నివాళులు

విశాలాంధ్ర - సుండుపల్లి : మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీకి వంకబిడికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు మూడే నాగరాజ నాయక్,పెద్ద కుమారుడు మూడే యశ్వంత్ నాయక్ పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు యనమల భగవాన్ సాయి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు చాన్ భాషలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, వీరితో పాటు మండలంలోని ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, ఘన నివాళులర్పించారు.

క్రీడా దుస్తులు వితరణ

విశాలాంధ్ర - కడప: గంగాయపల్లి పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల నందు పూర్వ విద్యార్థి నవీన్ కుమార్ రెడ్డి సహకా రంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన క్రీడా దుస్తులతో వారిలో నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు. అలాగే పూర్వపు విద్యార్థి నవీన్ కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి ఇప్పుడు పేద విద్యార్థులకు సహకారం అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. క్రీడా దుస్తులు ఇవ్వడంతో వ్యాయామ ఉపాధ్యాయురాలు సుశీలమ్మ నవీన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి సమాజ స్థాపనే మానవతా సంస్థ ధ్యేయం

విశాలాంధ్ర-మదనపల్లె: సమాజంలో శాంతిస్థాపనే ధ్యేయంగా మానవతా సంస్థ పనిచేస్తుందని ఆ సంస్థ సభ్యులు పేర్కొన్నారు. మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సంస్థ నాయకులు మాట్లాడుతూ శాంతి, సామరస్యం, ప్రగతి, ఆనందం కలగలిపిన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆకాంక్షించారు. మానవతా సంస్థ పలు సామాజిక సేవా కార్యక్రమంలో ముందు ఉంటుంది. ఉచిత శాంతిరథాలు, బాడీ ఫ్రీజర్ బాక్సు పాఠశాల పిల్లలకు నైతిక విలువలు గల బోధన, కళాశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం మొదలగు సేవా కార్యక్రమాలు చేస్తున్నది. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ చైర్మన్ ఆర్ గురు ప్రసాద్, డైరెక్టర్ బి నారాయణ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి రమణప్ప ట్రెజరర్ హరినాథ్ బాబు, మానవతా సంస్థ సభ్యులు కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించండి:సీఐ

విశాలాంధ్ర- పీలేరు : ప్రయాణికుల ప్రాణాలు మీ చేతిలోనే ఉంటాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాషా అల్లా ఆటో డ్రైవర్లకు సూచించారు. స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆటో డ్రైవర్ల కు నియమాలు, నిబంధనలు గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పరిమితికి మించి ఆటో ఎక్కించుకోరాదని, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. రోడ్లపై ఆటోలను ఇష్టానుసారం నిలబరాదని అన్నారు. అన్ని నియమాలు తెలిసినా కొందరు ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే వ్యవహార శైలి మార్చుకొని ప్రజలకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఆటోలో గుర్తింపు కార్డు ఖచ్చితంగా అతికించాలన్నారు. ఈ గుర్తింపు కార్డులో ప్రయాణికులకు ఉపయోగపడేలా డ్రైవర్ వివరాలు ఉంటాయని తెలిపారు. వీటి ద్వారా ప్రయాణికులు ఆటో డ్రైవర్ వివరాలు తెలుసుకునే వీలుంటుందని తెలిపారు. అనంతరం గుర్తింపు కార్డులను,ఆటో సీరియల్ నెంబర్లను ఆవిష్కరించి ఆటో డ్రైవర్లకు అందజేశారు. పై కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ మాషా అల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు చాంద్ బాషా (చాను), కార్యదర్శి మహబూబ్ బాషా, ఆటో యూనియన్ నాయకులు మహమ్మద్ ఖాసిం, కిషోర్ కుమార్ రాజు, పి.ఖాదర్ వలీ(మారెళ్ళ), ఎస్.రఫీ, ఎస్.వసీం, బీరువా రఫీ, ఎస్.జాకీర్, ఎస్.మహమ్మద్, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో గత నెలలో కలకలం కలిగిన గిరినాయుడు ఇంటిపై కాల్పులు జరిపిన ఘటనలో మరియు చోరీకి పాల్పడ్డ సంఘటనలో పాల్పడ్డఅంతర్ రాష్ట్ర దొంగల ముఠా ఆరుగురు ను అరెస్టు చేసినట్లు పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి డి.ఎస్.పి రామచంద్ర రావు ఆదేశాల మేరకు సీఐ యుగంధర్ పర్యవేక్షణలో పీలేరు అర్బన్ ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిందితులను రెడ్ హ్యాండెడ్ గా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులు సాగర్,సాచి, శ్యామ్ లతోపాటు గుంతకల్లులోని దోనముక్కలకు చెందిన అబ్దుల్ రెహమాన్, సయ్యద్ మహమ్మద్, హుస్సేన్ సయ్యద్, సలీం షేక్ మస్తాన్ సయ్యద్ రఫీ సయ్యద్ హుస్సేన్ భాష అను వారితో కలిసి ఈ దాడులకు పాల్పడ్డారని వారి వద్ద నుంచి 19 గ్రాముల బంగారం వాటి విలువ సుమారు 95 వేల రూపాయలు 3 మోటార్ సైకిళ్ళు,5 సెల్ ఫోన్లు, 6 కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నిందితులపై కర్ణాటక, తమిళనాడు,ఆంధ్రాలో ఒక్కరిపై 40 కేసులు ఉన్నాయని తెలిపారు. వీరందరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం అయినదని తెలిపారు.

టూ టౌన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్ఐగా గురువారం నాడు రాఘవేంద్రా రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లాలో పని చేస్తూ బదిలీపై ఎస్ఐగా రాఘవేంద్రారెడ్డి వచ్చారు. గతంలో కడప తాలుకా, వన్ టౌన్, టూ టౌన్లో ఎస్ఐగా ఆయన పనిచేశారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. అసాంఘిక కార్యాకలాలపై ప్రత్యేక దృష్టి పెడతానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

దురాక్రమణకు గురైన ఎస్సీల ఇంటి స్థలం

నాగిరెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: మాలమహానాడు నేతలు డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు : స్థానిక మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు రెడ్డి రెడ్డి కాలనీలో ఉన్న ఎస్సీ కులానికి చెందిన ఎర్రదొడ్డి లక్ష్మీదేవి 1999వ సంవత్సరంలో జలకనూరి పుష్పావతి నుంచి బందార్లవారిపల్లి సర్వే నెంబర్ 98/1 లో 36 అంకణాల ఇంటి ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసి పీలేరు సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు వారి ఆర్థిక పరిస్థితుల వల్ల ఆ జాగాలో ఇంటి నిర్మాణం చెప్పట్టకపోవడంతో ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డి ఆ ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారు.సదరు ఖాళీ జాగా విషయంగా నాగిరెడ్డిని కలిసి ఆ స్థలాన్ని మేము కొనుగోలు చేశామని తమ జాగాకు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని చూపించిగా మీ ఖాళీ జాగా రోడ్డుకు పోయిందని తెలిపాడు ఇదెక్కడి న్యాయం అని అడుగగా కనీసం మహిళ అని కూడా ఆలోచించకుండా నన్ను ప్రశ్నించే స్థాయి మీకు లేదని మీరెంత మీ బతుకెంత అని వారిపై దౌర్జన్యానికి పాల్పడి వారితో అసభ్యంగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో కులం పేర దుషించి నానా భూర్భాషలాడుతూ అవమానించి మానసికంగా ఇబ్బందులకు గురి చేసాడని వారు నాగిరెడ్డిపై 17వ తారీఖున పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అతనిపై ఇంతవరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అగ్రహించారు ఫిర్యాదు చేసి వారం కావస్తున్న ఎలాంటి చర్యలు లేవని ఈ ఫిర్యాదుపై మాలమహానాడు నాయకులు భవిష్యత్ కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీకి, ఎస్సీ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చేతిరాతపై శిక్షణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరం కనుక ఓ యల్యఫ్ బాలికోన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు చక్కని చేతిరాత కొరకు ఆలిండియా హ్యాండ్ రైటింగ్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ యం.మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థులకు చక్కని చేతిరాతపై శిక్షణ ఇచ్చి చేతిరాతపై మెళకువలను తెలియజేశారు. శిక్షణ అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాల అంకిరెడ్డి, పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. వీరిని పాఠశాల యాజమాన్యం గౌరవంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఆరోగ్య రాణి, సిస్టర్ విజయరాణి ప్రైమరీ స్కూల్ సిస్టర్ మేరీ జెసింత, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల దిగ్బంధంలో మైసూరువారిపల్లి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మైసూరువారిపల్లి తో పాటు సమీప ప్రాంతాలను అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర నాయుడు అద్వర్యంలో పోలీసులు పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తో సహ ప్రముఖులు గ్రామసభ కు రానుండడంతో భద్రత పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.పవన్ కళ్యాణ్ గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట విమానాశ్రయం కు వచ్చి అక్కడ నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి మైసూరువారిపల్లి గ్రామ పంచాయితీలో అధికారులు ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గాన ప్రభుత్వ వాహనం ద్వారా గ్రామసభ సభాస్థలి కి చేరుకుని వేదిక మీద నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేసే పథకాలపై, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రసంగిస్తారు. భారీగా పోలీసులు మోహరించారు. మైసూరువారిపల్లి గ్రామ పంచాయితీకి చెందిన వారికి మాత్రమే గ్రామసభలోకి అనుమతి ఇతరులకు ప్రవేశం లేదని పోలీసులు పేర్కొన్నారు.

బాల విహార్ కార్యక్రమంలో

ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని స్థానిక ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గురువారం కడప రేడియో కేంద్రంలో జరిగిన బాల విహార్ కార్యక్రమంలో పాల్గొని రాజంపేట కీర్తిని వివరించారు. ప్రధానంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అత్తిరాల శైవక్షేత్రం గురించి, తొలి వాగ్గేయకారుడు అన్నమాచార్య కీర్తనలు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతి మన గణపతి, నీతి కథలు, దేశభక్తి గేయాలు, పొడుపు కథలు మరియు సామెతలు వంటి అంశాలపై ప్రసంగించారు. యల్ కె జి విద్యార్థి జటిన్ ప్రతిజ్ఞ ఆకట్టుకుందని కరెస్పాండెంట్ నంద కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజిత, అనుపమ, వరలక్ష్మి, శివ శంకర్ మరియు గంగాధర్ పాల్గొని విద్యార్థులకు చక్కని సహకారం అందించారు. చివరగా విద్యార్థులను శిల్పారామంకు తీసుకెళ్ళి ఆనందింప చేశారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట జనసేన నాయకులు అతికారి క్రిష్ణ ,అతికారి దినేష్ లు హాజరై చిరంజీవి అభిమానుల, కూటమి నేతల మధ్యలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ, దినేష్ లు మాట్లాడుతూ చిరంజీవి కష్టజీవి అని స్వయంకృషితో సినీ ఇండస్ట్రీలో అందనంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి వుండే మంచి మనస్తత్వం వున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున చిరంజీవి అభిమానులు కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప: జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించాలి అని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నాను. వేంపల్లి మండల తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి ఈ వారంలో ఎమైన మలేరియా, డెంగ్యూ కేసులు ఎమైన నమోదు అయినయ అని ల్యాబ్ టెక్నీషియన్ హరినాథ్ అడిగి వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే మరియు దోమలు నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు.

బాలికలకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పులివెందుల: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్ కత లో జూనియర్ వైద్యురాలు డాక్టర్ మోనిత పై జరిగిన అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినిలు గురువారం భారీ ర్యాలీని కళాశాల ఆవరణం నుండి పూల అంగళ్ల కూడలి వరకు నిర్వహించారు. కళాశాల ల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ లు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినిలు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ మోనిత కుటుంబానికి సత్వర న్యాయం జరగాలని నినా దాలు చేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసు లు మాట్లాడుతూ బాలికలు,మహిళల పట్ల సమాజ దృక్పథం మారాలని వారికి సరైన భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అధ్యాపకులు సుధీర, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, డాక్టర్. బాల నారాయణ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లు డాక్టర్. శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్.సుగుణ, రాధిక ,గంగిరెడ్డి, రెడ్డమ్మ ,ప్రవళిక ,వాణి ,రమీజా, హేమ, లికిత, మహేంద్ర రెడ్డి, ఓబుళపతి మరియు ఇతర అధ్యాపక, ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన కలకత్తా ఆర్జికార్ ప్రభుత్వ వైద్య కళాశాల జూనియర్ డాక్టర్ పైన హత్యచారం హత్య సంఘటనను నిరసిస్తూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి నాగేంద్రబాబు,పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ కలకత్తా మహిళా జూనియర్ డాక్టర్ మౌమిత దేబనాథ్ విధులలో ఉన్న సమయంలో కొంతమంది దుండగులు అత్యాచారానికి పాల్పడి హత్య చేయడం దేశ వ్యాప్తంగా తీవ్రంగా కలిచి వేసిందని, ఈ ఘటన జరిగి పది రోజులు గడిచినప్పటికి కేంద్ర ప్రభుత్వం నిందితులను పట్టుకోవటంలో స్పందించటం లేదని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి విద్యా సంస్థలలో సెమినార్లు నిర్వహించి చట్టాల పైన, నేరాల పైన మాదకద్రవ్యాల పైన భవిష్యత్తు పైన అవగాహన కల్పించాలని వారు కోరారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఉద్యమం

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ 1995 సవరణలకు వ్యతిరేకంగా గురువారం స్థానిక రహమతియా ఫంక్షన్ ప్యాలె స్ యందు జాయింట్ యాక్ష న్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సయ్యద్ అహ్మద్ భాష (బాబు భాయ్) అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముస్లిం మైనారిటీల భాష, సాంస్కృతిక ,ఆర్థిక, విద్య ఉపాధి, సామాజిక అభివృద్ధి భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధార్మిక కార్యక్రమాల కోసం దూరదృష్టితో పూర్వికులు తమ ఆస్తులను వక్ఫ్ చేశారని ఈ భూములను రక్షించి మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న వక్ఫ్ చేయబడ్డాయో ఆ ఉద్దేశాన్ని పాలకులు విస్మరించారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు 'అపరిమిత అధికారాల'కు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లుని తీసుకువచ్చిందన్నది అసంబద్ధం అయితే, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు ఆందోళన చేయడం తో, జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని కేంద్రం ఏర్పాటు చేసిందని. ఇదిలా ఉంటే ఎన్డీయే మిత్ర పక్షాలైన టీడీపీ, జేడీయూ ఈ బిల్లుకు లోక్‌సభలో మద్దతు ప్రకటించింది. కాగా, క్షేత్రస్థాయిలో మాత్రం నితీష్ కుమార్‌కి చెందిన జేడీయూ పార్టీలో 'వక్ఫ్ బిల్లు' చీలికలు వచ్చినట్లు తెలుస్తోందని. ఈ బిల్లుపై జేడీయూ పార్టీ నేతలు రెండుగా చీలిపోయారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్తించి కోవాలన్నా రు. దేశవ్యాప్తంగా 9 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న వక్ఫ్ బోర్డు భూములను స్వాధీనం చేసుకొని ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా బీజేపీ ఈ బిల్లుని తీసుకువచ్చిందన్నారు. వక్ఫ్ భూముల్ని లాక్కోవడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు అందులోభాగంగా 40 సవరణల తీసుకొచ్చి బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు తహతహలాడు తుందన్నారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు ఆస్తులె కాకుండా భవిష్యత్తులో ఇతర ధార్మిక హిందూ, క్రిస్టియానిటీ సంస్థలకు చెందిన ఆస్తులను సైతం కైవసం చేసుకుంటారని ఆరోపించారు. మైనారిటికమ్యూనిటీలో ఈ బిల్లుపై భయాలు ఉన్నాయని, అయితే జేపీసీ పరిశీలనకు పంపాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మైనారిటీలు చైతన్యవంతులు కావాలన్నారు. ధార్మిక సంస్థల ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ గా సయ్యద్ అహ్మద్ భాషా (బాబు భాయ్), కమిటీ సభ్యులుగా గాలి చంద్ర సిపిఐ, పి చంద్రశేఖర్ సిపిఎం, మహమ్మద్ అలీ ఖాన్ కాంగ్రెస్, వివిస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ , రవిశంకర్ రెడ్డి ఆర్ సి పి, రహమతుల్లా జమాయితే ఇస్లాం, మౌలానా మశీవుల్లా,మౌలానా అక్బర్ అలీ రశ్శిది కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ, షేక్ ఇషాక్ అలీ ముస్లిం పర్సనల్ లా బోర్డు నెంబర్ ,మౌలానా జాకీర్ హుస్సేన్, సయ్యద్ హీధాయతుల్లా ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్, అక్బర్ అలీ ఎస్ డి పి ఐ, దస్తగిరి ఎంఆర్ఎఫ్. నగర కమిటీగా చాంద్బాషా, రామ్మోహన్ ,కేసీ.బాదుల్లా మక్బూల్ ,ఎస్కే మైనుద్దీన్, చాంద్ భాష,జహీర్ ,మౌలానా షబ్బీర్, అహ్మద్, డాక్టర్ నాదిం ఉద్దీన్, అబ్దుల్ అమీద్ , ఇలియాస్ భాష , ముఫ్తీ రాహిముల్లాఖాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఇంగ్లీష్ భాషతో ప్రయోజనం

ఎంఈవోలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇంగ్లీష్ భాషపైపట్టు సాధించడం ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో విదేశాల్లో సైతం ఉన్నత స్థాయి ఉద్యోగావకాశాలు సులభంగా పొందే వీలుంటుందని మండల విద్యాశాఖాధికారులు శివప్రసాద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక రాణివనం ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ఇంగ్లీష్ లాంగ్వేజి ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యాభివృద్ధికి ఈ ల్యాబ్ఉపకరిస్తుందని వారు అన్నారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం పొందడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. ప్రతి రోజు ల్యాబ్‌ను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని శైలజ, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సుమలతతో పాటు శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సలీం, వైస్ చైర్మన్ ఏలియా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

టిడిపి కార్యకర్తను పరామర్శించిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: పేదలకు నిరంతరం మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసి పంపించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు డాక్టర్లకు సూచించారు. గురువారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పివిఎన్ రాజు మరియు డాక్టర్లతో సమావేశమై పలు సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేదవాడు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలంటే జీవిత కాలం సరిపోదని,అలాంటి వారికి ప్రభుత్వ ఆసుపత్రి వరం లాంటిదని, కావున ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన వారికి సూచించారు. అనంతరం గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న టిడిపి కార్యకర్త రామారావు నాయుడును పరామర్శిం చి వారి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి,అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు మాధవ రెడ్డి,అనిల్ కుమార్,టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు మిట్టమీద పల్లె నాగేశ్వర నాయుడు, విజయకుమార్, నాగేంద్ర తులసి,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర -రామసముద్రం : అట్రాసిటీ కేసు నమోదు పై మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు గురువారం రామసముద్రం మండలంలోని కేసి పల్లి పంచాయతీ గుంత ఏం బాడీ గ్రామంలో విచారణ చేపట్టారు. ఎంబడి గ్రామానికి చెందిన అంజమ్మ అంజప్ప వెంకటరమణ లపై దాడి చేసి కులం పేరుతో దూషించిన వనగానపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ ఇతనితో పాటు మరికొందరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రమేష్ రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ జోన్ టార్గెట్ బాల్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం నందు ఈ నెల 30 నుండి సెప్టెంబర్ 1 తేదీ వరకు జరగబోయే సౌత్ జోన్ టార్గెట్ బాల్ పురుషులు, మహిళల విభాగంలో పోటీలు నిర్వహించబడునని టార్గెట్ బాల్ ట్రెజరర్ చంద్రశేఖర్ తెలిపారు. పట్టణ పరిధిలోని పి సి ఆర్ గ్రాండ్ రెసిడెన్సీ నందు రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ భాద్యులు వీరంజనేయులు, రెడ్డెయ్య, రేవంత్ పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకల్లో మంత్రి : రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గురువారం రాయచోటి పట్టణంలోని గవర్నర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న గయాజ్ భాష కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం సోదరులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.